క్లుప్తంగా

సమాఖ్య అభివృద్ధికి కృషి



సమాఖ్య కార్యవర్గంలో వీరయ్య, నర్సింలు తదితరులు

బంట్వారం: సమాఖ్య అభివృద్ధికి మహిళా సంఘాలు కృషి చేయాలని డీపీఎం వీరయ్య పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన మహాసభలో కోట్‌పల్లి మహిళా సమాఖ్య మండల కార్యవర్గాన్ని డీపీఎం వీరయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 12 మంది ఈసీ సభ్యుల్లో నుంచి మండల సమాఖ్య అధ్యక్షులుగా వసంత, కార్యదర్శిగా దేవమ్మ, కోశాధికారిగా వెంకటమ్మను నియమించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శివయ్య, సీసీలు భీమ్లా నాయక్, సంజీవ్, హన్మంత్‌రెడ్డి, గణేశ్, సునీత, అంబుజ, గ్రామ సంఘాల అధ్యక్షులు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సహకార సంఘం కమిటీ ఎన్నిక



నూతన కమిటీకి నియామకపత్రం అందిస్తున్న అధికారులు, నాయకులు

కుల్కచర్ల: తెలంగాణ తాడి కార్పొరేషన్ సొసైటీ (టీటీసీఎస్) ఆధ్వర్యంలో బండవెల్కిచర్ల గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం బండవెల్కిచర్ల గ్రామంలో ఎక్సైజ్ కో ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ ఏ నాగిరెడ్డి ఆధ్వర్యంలో బండవెల్కిచర్ల కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రాములు గౌడ్, ఉపాధ్యక్షుడిగా నీలయ్య గౌడ్, కార్యదర్శిగా యాదయ్య గౌడ్, డైరెక్టర్లుగా వెంకటయ్య గౌడ్, సంజీవయ్య గౌడ్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాములు, యాదయ్య మాట్లాడారు. కల్లుగీత కార్మికుల ఉన్నతికి, గౌడ సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు అంజిలయ్య, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్మాణం చేపడితే చర్యలు

ఎంపీఓ గాలి యాదయ్య



బెన్నూరులో ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న యాదయ్య

యాలాల: అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీఓ గాలి యాదయ్య హెచ్చరించారు. మంగళవారం మండలంలోని బెన్నూరు గ్రామంలో చేపడుతున్న పలు ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో అనుమతులు తీసుకున్నారా? లేదా? అనే అంశాలు పరిశీలించారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లయితే వారు వెంటనే అనుమతి తీసుకోవాలని సూచించారు. అనంతరం పంచాయతీ రికార్డులను ఆయన తనిఖీ చేశారు. గ్రామంలో పన్ను వసూలులో గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్



సత్తర్‌కుంట తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

దుద్యాల్: తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దుద్యాల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సత్తర్‌కుంట తండా పరిధిలోని నామ్యానాయక్ తండాలో రూ. 5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం దుద్యాల్ మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముఖ్యంగా గిరిజన తండాల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేరుగు వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు దేవిదాస్, రవి, మల్లేశ్, నాయక్, లాల్యా నాయక్, లచ్చ నాయక్ పాల్గొన్నారు.

కోతలు షురూ

- ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు
- పట్టించుకోని అధికారులు

దౌల్తాబాద్: యాసంగి సీజన్ వరికోతలు ప్రారంభమయ్యాయి. కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు ప్రారంభించలేదు. దీంతో రైతులు ధాన్యాన్ని దళారులకే విక్రయించుకోవాల్సి వస్తుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోనే కొనుగోలు కేంద్రాలు నిర్వహించేవారు. కాని ఈ ఏడాది ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు. దీంతో రైతులు పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. కోసిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెడుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకాకపోవడంతో దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్‌కు ధాన్యం ఏ గ్రేడ్ రూ.2,320, బి గ్రేడ్ రూ.2,300లుగా మద్దతు ధర ఉంది. కానీ దళారులకు రూ. 2,100లకే విక్రయించుకుంటున్నారు. పాలకులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభింపజేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై సహకార సంఘం కార్యదర్శి అనంతయ్యను వివరణ కోరగా మూడు రోజుల క్రితం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కేంద్రంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. త్వరలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయిస్తామని బదులిచ్చారు.



వరిపంట కోస్తున్న హార్వెస్టర్

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



తాండూరు రూరల్: పెద్దేముల్ అంగన్‌వాడీ సెంటర్‌లో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ సునీత

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత

తాండూరు రూరల్: గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సునీత పేర్కొన్నారు. మంగళవారం పెద్దేముల్ గ్రామంలోని అంగన్‌వాడీ–3వ కేంద్రంలో పోషణ్ పక్వాడా నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఎక్కువగా ఆకుకూరలు, కూరగాయలు, విటమిన్లు కలిగిన ఆహారపదార్థాలను తీసుకోవాలని సూచించారు. పిల్లలు పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం చిరుధాన్యాల పిండితో చేసిన వంటకాలను గర్భిణులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

కుల్కచర్ల: పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండొచ్చని చౌడాపూర్ ఎంపీడీఓ సోమలింగం, తహసీల్దార్ ప్రభు పేర్కొన్నారు. మంగళవారం చౌడాపూర్ గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా విటమిన్లు సంవృద్ధిగా లభించే ఆహారపదార్థాలను తీసుకోవాలన్నారు. దీంతో పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. అంగన్‌వాడీల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీఓ రాజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటాచారి, సీనియర్ అసిస్టెంట్ లింగయ్య, అంగన్‌వాడీ టీచర్ యాదబాయి, ఏఎన్‌ఎం జ్యోతి, స్థానిక సిబ్బంది కల్పన, పరిగి యాదమ్మ, హస్మత్‌బీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్ల: మహిళలకు పోషకాహారంపై సూచనలు ఇస్తున్న అధికారులు

సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం



సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల: రెవెన్యూశాఖను ప్రక్షాళన చేసి రైతుల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకుసాగుతుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి పోర్టల్‌ను ఆవిష్కరించడంతో కుల్కచర్ల మండల నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ఫెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం భూ దోపిడికి పాల్పడేందుకు రెవెన్యూశాఖను ఇష్టానుసారంగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్‌కుమార్ రెడ్డి, నాయకులు చంద్రయ్య, బాలకృష్ణయ్య, రాజు, భాస్కర్, లాలు, శ్రీనివాస్, భాను తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై పోరాటం చేస్తాం

దళితరత్న అవార్డు అందజేత

అనంతగిరి: వికారాబాద్‌కు చెందిన భూమెళ్ల కృష్ణయ్యకు దళిత రత్న అవార్డు లభించింది. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితుల సమస్యలపై పోరాటం చేసిన, అభివృద్ధి కోసం పనిచేసిన, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన నాయకులను గుర్తించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రవీంద్రభారతిలో తెలంగాణ మహనీయుల ఉత్సవాల కమిటీ ఛైర్మన్ ఇటుక రాజు, వర్కింగ్ ఛైర్మన్ రాంచందర్, కృపాకర్, రాజలింగం, మేడి పాపయ్య దళిత రత్న అవార్డు అందజేశారు. అవార్డు అందుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: బహుజన సంఘాల బలోపేతం, సామాజిక కార్యక్రమాల నిర్వహణలో పనిచేసినందుకు కుల్కచర్ల మండల అంబేడ్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి గుండుమళ్ల నర్సింలుకు దళితరత్న అవార్డు లభించింది. సోమవారం రాత్రి రవీంద్రభారతిలో షెడ్యూలు కులాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన నర్సింలుకు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం లభించిన దళిత రత్న అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట: దళితులకు అందించిన సేవలను గుర్తించి తనకు అవార్డు అందజేసినట్లు బేగారి గాలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రవీంద్రభారతిలో ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేశం, ఉత్సవాల కమిటీ ఛైర్మన్ ఇటుక రాజు, రామచంద్రం చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ అవార్డుతో తన బాధ్యత పెరిగిందని వివరించారు.



అనంతగిరి: అవార్డు అందుకుంటున్న కృష్ణయ్య (కుడి నుంచి రెండో వ్యక్తి)



కుల్కచర్ల: అవార్డు తీసుకుంటున్న నర్సింలు తదితరులు

నేడు హెచ్‌డీసీసీబీ ప్రారంభం

యాలాల: మండలంలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో బుధవారం హెచ్‌డీసీసీబీ (బ్యాంకు) ప్రారంభించనున్నట్లు సొసైటీ ఛైర్మన్ సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఓటరు జాబితాపై అవగాహన



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

కొడంగల్: ఓటరు జాబితాపై తహసీల్దార్ విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అఖిల పక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఓటర్ లిస్టును పరిశీలించి, ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే సరి చేయించుకోవాలన్నారు. ప్రతి పార్టీ నుంచి బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు ఇందనూర్ బషీర్, కృష్ణయాదవ్, ఆసీఫ్ ఖాన్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుద్యాల్: సీఎం సహాయ నిధి పేదలకు వరమని ఆలేడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన జనార్దన్ రెడ్డికి సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ. 92,500ల చెక్కు అందజేశారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదలు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఈ సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, కిష్టప్ప, మల్లప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో వడగండ్ల వాన



కొడంగల్‌లో కురుస్తున్న వర్షం

కొడంగల్: మున్సిపల్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం వడగండ్ల వాన కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంటకు వర్షం ప్రారంభమై అరగంట వరకు ఒక మోస్తరు నుంచి భారీ వర్షం పడింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న జనానికి కాస్త ఊరట లభించింది. వరి పైరుకు, మామిడి తోటలకు నష్టం సంభవించినట్లు రైతులు వాపోయారు.

బోరు మోటర్ ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

దుద్యాల్: మండల పరిధిలోని ముచ్చుకుంట తండా, బోయిన గడ్డ తండాల్లో తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో తండా వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వారు వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్నారు. ఈ విషయంపై మంగళవారం సాక్షిలో తాగునీటి కోసం తండాలో తండ్లాట అనే కథనంతో వార్త ప్రచురితం చేశారు. దీనిపై స్పందించిన విద్యుత్ అధికారులు డీఈ అర్జున్ కుమార్, ఏఈ ఆనంద్ విద్యుత్ సౌకర్యం కల్పించి బోరు ప్రారంభించారు. దీంతో తండా వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ముచ్చుకుంట తండాలో అధికారులు ప్రారంభించిన తాగునీటి బోరు

అసంపూర్తిగా పశువైద్యశాల భవనం

- బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిపేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు
- పట్టించుకోని అధికారులు



పనులు పూర్తికాని భవనం

దౌల్తాబాద్: మండలంలోని గోకఫసల్‌వాద్ గ్రామంలో పశువైద్యశాల భవనాన్ని మధ్యలోనే నిలిపేశారు. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10లక్షలతో భవనాన్ని నిర్మించాలని నిధులు మంజూరు చేశారు. స్లాబ్, గోడల వరకు పనులు పూర్తి చేశారు. ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్ చేయాలి. ఇప్పటి వరకు చేసిన పనులకు బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. ఏడాదిన్నరగా ఈ భవనం వృథాగా ఉంది. ప్రస్తుతం పశువైద్యశాల ఓ శిథిల భవనంలో కొనసాగుతుంది. వర్షాకాలం వస్తే ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు చెబుతున్నారు. కనీసం మందులు పెట్టుకోవడానికి కూడా అక్కడ స్థలంలేదు. చుట్టు పక్కల తండాలు ఎక్కువగా ఉండడంతో రైతులు పశువులను వివిధ రకాల చికిత్స నిమిత్తం అక్కడికి తీసుకొస్తుంటారు. భవన నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో సిబ్బందితో పాటు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సంబధిత అధికారులు స్పందించి పశువైద్యశాల నిర్మాణాన్ని పూర్తి చేయించాలని కోరుతున్నారు.

జిల్లా రాజకీయాలపై ఆరా

మల్కాజిగిరి ఎంపీ ఈటలను కలిసిన బీజేపీ నాయకులు

ధారూరు: వికారాబాద్ జిల్లా రాజకీయాలపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం ఆరా తీశారు. జిల్లా బీజేపీ నాయకులు హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. రోజు రోజుకు బీజేపీ జిల్లా స్థాయిలో పుంజుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు మోసపూరితంగా ఉందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మభ్యపెడుతుందని, ఆయా విషయాలను నాయకులు ఎంపీకి వివరించారు. అప్పుల కుప్పలంటూ అభివృద్ధిని, సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తీవ్రమైందని, క్రమంగా ప్రజలు ప్రభుత్వంపై తిరగబడుతున్నారని వారు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీని కలిసిన వారిలో పాండుగౌడ్, రాజేందర్‌గౌడ్, సాయిగౌడ్, మహేశ్, నరేశ్, రాములు, విజయరాజ్, సందీప్, నాగరాజ్ తదితరులు ఉన్నారు.



ఎంపీ ఈటలను కలిసిన బీజేపీ నాయకులు

ముగిసిన రాజీవ్ యువ వికాసం



మీసేవలో రాజీవ్ యువ వికాసం సైట్ క్లోజ్ అని చూపిస్తున్న సర్వర్

గడువుపై ఎలాంటి ఉత్తర్వులు అందలేదు

తాండూరు రూరల్: రాజీవ్ యువ వికాసం గడువు పొడిగించినట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ ముగింపు గడువని గతంలోనే పొడిగించింది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో సర్వర్ సమస్య నెలకొంది. కొందరు మీసేవ నిర్వాహకులు రాత్రి 12 గంటలతో పాటు తెల్లవారుజమూనా 4 గంటలకు రాజీవ్ యువ వికాసం దర ఖాస్తులను ఆన్‌లైన్ చేశారు. ఇంకా ఇప్పటికీ కొందరు దరఖాస్తు చేసుకోలేదు. గడువు పొడిగిస్తారనే ఆశతో ఎదరు చూస్తున్నారు. మీసేవలో మాత్రం రాజీవ్ యువ వికాసం సైట్ క్లోజ్ అని చూపిస్తోంది. ఈ విషయమై తాండూరు ఎంపీడీఓ విశ్వప్రసాద్‌ను వివరణ కోరగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగింపుపై ఎలాంటి ఉత్తర్వులు రాలేదన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు ఎంపీడీఓ కార్యాలయంలో ధ్రువ పత్రాలను అందజేయాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కొందుర్గు: మండలంలోని ముట్పూర్ గ్రామంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరి విష్ణువర్ధన్‌రెడ్డి చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముట్పూర్ గ్రామానికి చెందిన కనకమామిడి కార్తిక్ తన తల్లిదండ్రులైన మల్లమ్మ, కిష్టయ్య దంపతుల జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సింలు, కృష్ణారెడ్డి, రవి, భీమయ్య, సుధాకర్‌రెడ్డి, తరుణ్, చందురెడ్డి, అంజయ్య, మల్లయ్య, శ్రీను, గోపి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంతాపూర్‌లో..

కేశంపేట: మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో బీజేపీ యువ నాయకుడు కర్రెడ్ల నరేందర్‌రెడ్డి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మంగళవారం నరేందర్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అమ్రేశ్, అంజయ్య, వెంకటేశ్, వేణుగోపాల్‌రెడ్డి, రాజు, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.



ముట్పూర్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



పరిగి: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు



అనంతగిరి: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, మోసపూరిత పాలన నిర్వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవ సభలో ప్రతీ బీఆర్‌ఎస్ కార్యకర్త పాల్గొనాలని సూచించారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిందేమి లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందన్నారు. కేసీఆర్ సభ నిర్వహిస్తున్నారంటేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒనుకు పుడుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరు కేసీఆర్ పాలననే గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ భాస్కర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అశోక్‌కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మీర్ మహ్మద్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, సురేందర్, వెంకటయ్య, రవికుమార్ ఆయ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

అనంతగిరి: వికారాబాద్‌లో రజతోత్సవ వాల్ పోస్టర్‌ను పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగసభకు వికారాబాద్ మున్సిపల్ నుంచి వేలాదిగా నాయకులు, కార్యకర్తలను తరలిస్తామన్నారు. మాజీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, కిరణ్‌పటేల్, రమేష్‌గౌడ్, రాములు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ విజయ్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సుభాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ముర్తుజా అలీ తదితరులు పాల్గొన్నారు.